


# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు

- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



*సినిమా రంగంలో విజయావారి బేనర్‌కి ఒక ప్రత్యేకతవుంది. వారు పక్కా సినిమా స్క్రిప్ట్ తయారుచేసుకునిగాని చిత్రీకరణ మొదలుపెట్టే ప్రశ్నే లేకుండా ప్రతి  సంవత్సరం సంక్రాంతి కానుకగా సినిమాలు రిలీజు చేసేవారు. భవిష్యత్తులో ఎదురులేని హీరో, హీరొయిన్లుగా ఎదిగినప్రముఖులు, లబ్ధప్రతిష్ఠులు తొలిరోజుల్లో నెలవారీ జీతాలతో 'ఇగో ప్రాబలమ్స్' తలెత్తకుండా దర్శక, నిర్మాతలకి లోబడి క్రమశిక్షణతో ఒకే త్రాటిపై నడిచి పనిచేసేవారు. సాంకేతికబృందం సరేసరి–అంతా కలిసి ఒకే కుటుంబంలా మసలుకునేవారు. అది సినిమాల స్వర్ణ యుగం. అందువల్ల సినిమాచూస్తున్నంతసేపూ వినోదంతోపాటు ప్రేక్షకులు ఆయా పాత్రలతో తాదాత్మ్యంచెంది సన్నివేశపరంగా ఆయా అనుభూతులను నవరసభరితంగా పంచుకోవడం జరిగేది. పాటలుగాని, నృత్యాలుగాని అశ్లీలం చోటుచేసుకోకుండా సందర్భానుసారంగా, సాంప్రదాయరీతిలో పాలల్లో నీళ్ళలాగా కలిసిపోయి ఆహ్లాదాన్ని కలిగించేవి.*

*హాస్యం పాత్రోచితంగా కథాస్రవంతిలో కలిసిపారేది. వాస్తవికత,నాటకీయత, కాల్పనికత,సృజనాత్మకత సమపాళ్ళలో రంగరించినట్లుగా పడుగుపేకగా సాగేవి. ఒక దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు పోటీపడి నటించడమేగాక డైరెక్టర్ నుండి లైట్‌బోయ్  వరకు కథాచర్చల్లో పాల్గొని శ్రద్ధాసక్తులు చూపేవారు. 'జనం కోరేది మనం చేయాలి' అనే సంకల్పంతో జనరంజకంగా వినోదాన్ని అందించేవారు. 'షావుకారు' మొదలుకొని 'బృందావనం' వరకు  ఎన్నో సినిమాలు తదుపరి చిత్రాలకు ఒరవడిగా , గీటురాళ్ళగా వెలిశాయి.(బ్లాక్ బస్టర్ క్లాసిక్స్‌తో  పాటు కొన్ని ఫ్లాప్స్ కూడా జతగూడటం అనూహ్యం!)*

*అంతేకాక 'విజయా పతాక' సినిమాల్లోఎవరినీ నొప్పించకుండా సమకాలీన సాంఘిక సామాజిక సమస్యల ప్రస్తావన ఉండేది. పాటలు సందేశాత్మకంగా ఉండేవి. సంభాషణలు నిజజీవితానికి దర్పణం పట్టేవిగా మలచబడేవి. ఏ పాత్ర నిర్మాణంలోనూ అనౌచిత్యం కనిపించకపోగా, ఆ పాత్రలేనట్లు ఊహిస్తే లోటుగా,వెలితిగా, అసహజంగా అనిపించేది. ఆ 'జిగిబిగి' అంత పకడ్బందీగా ఉండేది. సంభాషణాచాతుర్యానికీ, చమత్కారాలకీ , సామెతలకీ, జాతీయాలకీ, లోకోక్తులకీ, నానుడులకీ కొదవలేదు. మాటలు,పాటలు సానబట్టిన చురకత్తుల్లా పదునుగా, మణిమాణిక్యాల్లా తళుక్కుమంటూ, కొత్త ఆవకాయఘాటులా చురుక్కుమంటూ, తేటతెనుగు తేనెలూరుతూ, భాషనేర్చేవాళ్ళకు  పాఠ్యగ్రంథాల్లా ఉండేవి. మచ్చుకి ఒక్క పొల్లుమాటకూడా కానరాకుండా ప్రసిద్ధరచయితలు శ్రద్ధ తీసుకునే వాళ్ళు. పాటలు రసగుళికలే! గాత్రశుద్ధిగల గాయనీ గాయకుల  గళాలనుండి జాలువారి అజరామరంగా ఆబాలగోపాలపు నాలుకలపై నర్తించేవి. కళ, ఫొటోగ్రఫీ, సినిమటోగ్రాఫీ బ్లాక్ అండ్ వైట్ రోజుల్లో కూడా అత్యున్నత ప్రమాణాల్లో అబ్బురపాటుగొలిపేవి. సాధారణ ప్రేక్షకుడిని కూడా సహజత్వంతో మొదలుపెట్టి, ఊహాలోకాల్లోకి తీసుకుపోయేవి.అంతర్లీనంగా సమాజానికి మేలుచేసే ఏదో ఒక సందేశం లేకుండా ఏ సినిమా ఉండేదికాదు.*

# గుండమ్మ కథ - 12

ప్రభాకర్ పద్మతో: ఇంటికొచ్చిన మేనత్తని పలకరించవేం?

పద్మ: ఆవిడసంగతి మీకు తెలీదు. ఆవిడ బుద్ధి మంచిదికాదు.

ప్రభా: సరదాగా——ఐతే ఆవిడ తప్పకుండా మనింట్లో ఉండాల్సిందే. మా అమ్మకి మంచి జోడీ.

★★★

గుండమ్మ,గంటన్న సోఫాల్లో.

దుర్గమ్మ(పద్మ మేనత్త): ఏఁవమ్మోయ్.అన్నింటికీ తాళాలేసి కూర్చున్నారు? వంట గదిలో తాళాలేవీ?

గుండ; లేవు.——దుర్గమ్మ గుండమ్మ జబ్బపై చరుస్తుంది.

గుండ: ఓసి నీ చేతులుపడ. ఇవ్వను.

దుర్గ: ఇవ్వకపోతే తాళాలు బద్దలకొడతాను. నేనేమంత చేతులు చచ్చిలేను.

గుండ: ఎలా బద్దలుకొడతావో చూస్తాను. అలా గుడ్లుపెట్టుకు చూస్తూ ఊరుకుంటావేం అన్నయ్యా?

గంట: ఏం చేస్తాం చెప్పు? నీ కొడుకేం చేశాడు? హుం ఫట్. –– వంటింట్లో దుర్గమ్మ బీరువా తాళాలు బద్దలుకొడుతుంది.

దుర్గమ్మ: ఆకలేసి చస్తుంటే——డబ్బాల మూతలు తెరిచి——చేగోడీలు, పకోడీలూ. –మింగుతుంది.

★★★

నౌకరు వెంకన్న: అమ్మా. బాబు ఒక్కసారి రమ్మంటున్నారు. సర్వాభరణభూషితయైన లక్ష్మి భర్తవద్దకు వస్తుంది. అంజి అలుగుతాడు.(లలిత శృంగారం)

పాట

అలిగిన వేళనె చూడాలి.. గోకుల కృష్ణుని అందాలూ... అలిగిన వేళనె చూడాలి..

రుస రుసలాడే చుపులలోనే.. రుస రుసలాడే చుపులలోనే.. ముసి ముసి నవ్వుల చందాలు... అలిగిన వేళనె చూడాలి..

అల్లన మెల్లన నల్ల పిల్లివలె, వెన్నను దొంగిల గజ్జలు గల్లన.. అల్లన మెల్లన నల్ల పిల్లివలె, వెన్నను దొంగిల గజ్జలు గల్లన.. తల్లి మేలుకొని దొంగను చూసి..... ఆ..... తల్లి మేలుకొని దొంగను చూసి...... అల్లరిదేమని అడిగినందుకే... అలిగిన వేళనె చూడాలి.. గోకుల కృష్ణుని అందాలూ... అలిగిన వేళనె చూడాలి..

మోహన మురళీ గానము వినగా.. తహ తహలాడుతూ తరుణులు రాగ.. మోహన మురళీ గానము వినగా.. తహ తహలాడుతూ తరుణులు రాగ.. దృష్టి తగులునని జడిసి యశోద...తనను చాటుగా దాచినందుకే... అలిగిన వేళనె చూడాలి..

★★★

గంటన్న–ఇంట్లో:——ఒసేయ్.పాలేవీ?

భార్య: పాలూలేవు. పాడూలేవు. బఱ్ఱె తన్నేసింది. ఇంట్లో చిల్లిగవ్వలేదు. దమ్మిడీ సంపాదన లేదు. నన్నింత ఏడిపిస్తావా? ఉండు. అబ్బాయి రానీ. నీ సంగతి చెపుతా.

గంట: నేనేం చేసేదే?

భార్య: నీకు సంపాదించడం చేతకాదు. పోనీ అబ్బాయి గుండమ్మ అల్లుడయ్యే ఆశకూడా పోయింది.

గంట: ఎక్కడికిపోయింది? అసలు ఆశకి చావులేదే పిచ్చిదానా. దాని అల్లుడు తాగుబోతు. దొంగ. వాడు తాగి ఏనాటికైనా మనవాడిలాగే జైలుకి పోవలసినవాడే. వాడికి విడాకులిప్పించి మనబ్బాయికి సరోజనిచ్చి పెళ్ళి చేసేద్దాం.

భార్య: ఏవిఁటేవిఁటీ? నాకొడుక్కి మారుమనువా?

గంట: నీకుతెలీదే. మనవాడికి మారుమనువైతేనే ఇష్టం. నే చెపుతున్నాగా? ఊఁ. అంతే.

★★★

సరోజ ఉత్తరం చింపి చదువుతుంది. " ప్రియమైన సరోజకి, నన్ను పరిస్థితులు వెంటాడుతున్నాయి. కాబట్టి నిన్ను కలుసుకోవడానికి వీల్లేకపోయింది."-- సరోజ ఆలోచిస్తూ కొనసాగిస్తుంది.-- "నేను చిక్కుల్లోవున్నాను. నేను ఈ రాత్రి 12 గంటలకి ఊరుబయట నీకోసం ఎదురుచూస్తూవుంటాను. నీవు నాతో రాదలచుకుంటే వచ్చి కలుసుకోవచ్చు. –ఇట్లు,రాజా". సరోజ ఒక మూటతీసుకుని బయల్దేరుతుంది. అద్దంలో ప్రతిబింబం—'ఆగు ఎక్కడికి వెళ్తావ్? ఏమని వెళ్తావ్? అతడు దొంగ. తాగుబోతు. ఉన్న నాలుగునగలు దోచుకుని గొంతుపిసికి ఏ బావిలోనో పారేస్తాడు.'

మరొక ప్రతిబింబం: వెళ్ళు. ఎటువంటివాడైనా భర్తదగ్గరవుంటేనే గౌరవం. భర్తకి దూరమైన భార్యకు బ్రతుకు లేదు. ఎంత సిరిసంపదలున్నా అది చావుకన్నా హీనం. వెళ్ళు.'.

మొదటి ప్రతిబింబం: వెళ్ళొద్దు. వెళ్తే అష్టకష్టాలపాలౌతావు జాగ్రత్త.'.–

రెండో ప్రతిబింబం: ఇప్పుడిక్కడ సుఖపడుతున్నావుగనకనా? ఈ అవమానాల బ్రతుకుకంటె నీకదే నయం.పో!'

ఆమె మేడదిగిపోబోయి సోఫాలో కూర్చున్న తల్లిపాదాలకి నమస్కరిస్తుంది.

గుండమ్మ:ఎక్కడికి ప్రయాణం?

సరోజ: మా ఆయన దగ్గరికి.

గుండ: (వెటకారంగా) అర్ధరాత్రి పిలుపొచ్చిందిట. వెళ్తోందట. చాల్లేవూరుకో.

సరో: ఆయన చిక్కుల్లో వున్నారమ్మా.

గుండ: నిస్సాకారంగా--ఉంటే అనుభవిస్తాడు.

సరో: లేదమ్మా. నేవెళ్తాను.

గుండ: ఏవిఁటే నీ మొండితనం? వెళ్ళడానికి వీల్లేదు.

సరో: నీ పెత్తనమేంటి? ఇది నా నిర్ణయం.

గుండ: నా పెత్తనం లేదూ?

సరో: పెళ్ళయిందాకానే నీ పెత్తనం.

గుండ–గుడ్ల నీరుకుక్కుకుని:అంతేనా. కన్నకడుపు. ప్రాణమొక ఎత్తుగా పెంచుకున్నానే. నా ఆశలన్నీ నీమీదే పెట్టుకున్నానే. నన్ను అన్యాయంచేసిపోతావా? నువ్వు కళ్ళముందు లేకపోతే నా ప్రాణాలు నిలుస్తాయా?

సరో; అలా అనుకునే నీ తెలివితక్కువకి నన్ను బలిచేశావు.–Realization– భర్తకు దూరమై –నాబ్రతుకు నాశనం చేశారు. –ఏడుస్తుంది.

గుండ: కన్నతల్లినేనా ఈ మాటలు అనవలసింది? –దుర్గమ్మవచ్చి కిందపడిన మూటను అందుకుని: పిల్లకి బుద్ధొచ్చి మొగుడిదగ్గరికి వెళ్తానంటే సంతోషించక ఏడుస్తావేం?–For a change, speaks truth–worldly wisdom–

గుండ: గొడ్రాలికేంతెలుసు బిడ్డనొప్పులని!

దుర్గ: ఆఁ. మహాఁ నువ్వు కన్నావులెద్దూ. బిడ్డలుకనడంకూడా గొప్పేనా? పశువులుకూడా కంటున్నాయి. (కటువు మాటలు) చూడమ్మాయ్. మీ అమ్మ మాటలకేంగాని నువ్వెళ్ళు. (కొంత స్వార్థం లేకపోలేదు)

గుండ: చాల్లే నీకెందుకు మా గొడవ?

దుర్గ: ఆహాఁ.—

గంటన్న ప్రవేశం: ఏవిఁటేవిఁటీ? మహిళా సంఘం?

గుండ: చూడన్నయ్యా? ఆ తాగుబోతు ఉత్తరం రాశాడట. ఇది పోతానంటోంది.

గంట: ఎక్కడికిపోతావ్? నువ్వెళ్ళడానికి వీల్లేదు.

సరో: నువ్వెవరు?నామీద పెత్తనం చెలాయించడానికి?——(అదీ ఆ ఇంట్లో గంటన్న స్థానం!)-- వెళ్ళితీరాలి.

గంట: వెళ్ళాలీ? కనిపెంచినతల్లిని వదిలిపెట్టి ఎలా వెళ్తావ్? నా మాటవిను. వాడిమీద దావావేసి విడకులిప్పించేస్తాను. (స్వార్థం)

దుర్గ: చాల్లేవూరుకోవయ్యా. మొగుడు దొంగాడైనా దారికి తెచ్చుకుంటుంది. —మూట గుండమ్మ దగ్గర గుంజుకుని సరోజకిచ్చి — వాళ్ళమాటలకేంగానిఅమ్మా. వెళ్ళమ్మా వెళ్ళు.

గుండ: పోతావుటే.పో. వాడిచేతిలోనేపడి చావు. ఓ ఏడుపేడిచి ఊరుకుంటాను. అసలు నాకు కూతురే పుట్టలేదనుకుంటాను.

సరో: చస్తే చావు(ఏడుస్తూ బయటికి పోతుంది).

★★★

సోఫాపై రామభద్రయ్య. సోఫా రెక్కపై ఆంజనేయప్రసాద్. వెనక నౌకరు/పాలేరు వెంకన్న.

రా.భ.: ఇద్దరూ మనింటికి వస్తారా?

ఆంజ: కాదు. భార్యాభర్తలిద్దరూ మనతోటలోనేవుండి తోటపని చేస్తారు. మనం ఫలానా అని ఆ అమ్మాయికి తెలీదు.

రా.భ: అదెలా కుదురుతుందిరా?

ఆంజ: ఏముందీ. మనం ఆ చాయలకి పోకుండా వెంకన్నని పంపిస్తేసరి. వాడే వాళ్ళని పనిలో పెట్టుకుంటాడు.

రా.భ: ఓహ్. అలాగా. ఐతే సరే.

ఆంజ: వెంకన్నా. మన తోటలోకివెళ్ళు .

★★★

ఓపెన్ కారులో ఆంజ... రోడ్డుపై రాజా,సరోజ నడిచి వస్తుంటారు. సరోజ సుకుమారి. నడవలేకపోతుంది. కారు ఆపి దిగి సూటు,బూటు,హ్యాట్ తో మొహం చాటేసి, దాటిపోతున్న జంటతో ఆంజ–:భాయీ.భాయీ. కారు ఆగిపోయింది. కాస్త తొయ్యండి.

రాజా: తొయ్యాలా? —మూటలు back seat లోకి విసిరి ఇద్దరూ కారు తోస్తారు. కారు స్టార్ట్ అవుతుంది. back seat లో సరోజ, frontన రాజా ఎక్కగా కారు కొంత దూరం పోయి ఆగిపోతుంది.(రా.భ. గెస్ట్ హౌస్ తోట ముందు.)

రాజా: కారుచూస్తే కొత్తదిలావుంది. మళ్ళీ ఆగిపోయిందేం?

ఆంజ: ఆఁ. నీకు కొత్తగా పెళ్ళయినట్లుంది. కొత్త పెళ్ళాం, కొత్త కారు–కొంత గాడిలో పడేదాకా కష్టం భాయ్.

రాజా దిగి: రా.——సరోజ కూడా దిగుతుంది. ఇద్దరూ కారుని తోస్తారు. కారు స్టార్ట్ అయి తుర్రున పోతుంది.

రాజా: ఏయ్.ఆగు.——రోడ్డుమీద పడిన మూటలు ఏరుకుని ముందుకు సాగుతారు.

★★★

గంటన్న ఇల్లు.రౌడీ గెటప్‌లో కొడుకు ప్రవేశం: అమ్మా. వచ్చేశా. — తల్లికి ఆనందం. తండ్రికి గుబులు.

తల్లి: వచ్చావా నాయనా. నీకోసం చూసిచూసి కళ్ళు కాయలుకాసిపోయినైరా.

గంట: ఒరేయ్.అప్పుడే ఎలా వచ్చేశావురా. నా లెక్కప్రకారం శిక్ష ఇంకా పదిరోజులు వుందికదరా?

కొడుకు: ఏం? ముందుగా వచ్చానని కష్టంగావుందా?

గంట: అబ్బే!?

తల్లి: చూడునాయనా. ఇదీవరస. నన్ను ముప్పుతిప్పలు పెడుతున్నాడనుకో. పనీపాటాలేదు. గుడ్డిగవ్వ సంపాదన లేదు. పైగా గుండమ్మ కూతురి పెళ్ళయితేనూ గుడ్లగూబలా చూస్తూ కూర్చున్నాడు.

కొడుకు:ఆఁ? సరోజ పెళ్ళయిందా ?

గంట: ఆఁ. ఏం చెయ్యమంటావ్? అప్పటికీ వచ్చిన సంబంధమల్లా చెడగొట్టాను. చివరికొకడు మోసంచెసి పెళ్ళి చేసుకున్నాడు. దాని రోగం కుదిర్చేడు.

కొడుకు: సరే. ఆ సంగతి నేను చూసుకుంటాను. ఏదీ? అర్జంటుగా ఓ వంద రూపాయలు కావాలి.

గంట: వందే? నా దగ్గిరెక్కడుందిరా?

కొడుకు: అదంతా నాకు తెలీదు. సాయంత్రం లోగా డబ్బిచ్చావా సరే. లేదా తెలుసుగా నా సంగతి?

తల్లి: అట్లా అడుగు నాయనా. రా.  అన్నం తిందువుగాని రా. (పిల్లల్ని కొందరు తల్లులు ఎలా చెడగొడతారో ఒక ఉదాహరణ).

గంట: శివుడి పటం ముందు——ఇన్నాళ్ళూ ప్రాణం హాయిగావుంది. ఇకనుంచీ నాబతుకు కుక్కబతుకే! పరమేశ్వరా. పగవాళ్ళకికూడా వద్దయ్యా ఇటువంటి పుత్రరత్నం.

★★★

(సశేషం)

COMMENTS